

సుభద్రమ్మ మొగుడు ఆఫీసరు. ఆయన చేసే ఉద్యోగం చాలా ఖరీదైనది. అంటే! పై సంపాదన రెండు చేతులా సంపాదిస్తున్నాడు, మూడోచెయ్యి వున్నా దాంతో కూడ అరువుకానే అవకాశం లేకపోలేదు.

రోజూ వారింట్లో పండుగలా విందు భోజనాలుంటాయి. వచ్చిపోయే బంధు మిత్రులకు కొటులేదు. ఆ ఇంటి అమ్మాయిలు రోజూ క్రొత్తచీరలు కడ్తారు. "ఏమిటోయ్! మీకు బట్టల షాపుందా" అని కాలేజీలో వారిని అడిగిన వారున్నారు.

సుభద్రమ్మకి రెండు మైనసులు, రెండు ప్లస్‌లు. (ఇద్దరమ్మాయిలు. ఇద్దరబ్బాయిలు) వారింటికి లక్ష్మితోపాటు సరస్వతికూడ వచ్చినట్లు, పిల్లలకి చదువులు అబ్బినాయి.

ఆఫీసరుగారు పొలం కొన్నారు. మామగారు ఇచ్చినట్లు వ్రాతకోతల్లో చూపించారు. పొలంమీద వచ్చిన రావడితో స్వంతవూళ్లో అద్దాలమేడ కట్టినట్లు లెక్కలు చూపించాడు. వున్న నల్లడబ్బు ఇంటి గోడలకి ఫ్లోరింగ్ డెకరేషన్‌లో ఖర్చుచేశాడు. కారుంది. కుక్కలున్నాయి. తెలివిగా దొంగలెక్కలు చూపించగలిగింది స్థిరాస్తి చరాస్తి పెంచుకున్నాడు. వెలజీతంలా పైం పైంకు వచ్చే ఆదాయన్ని ఎలా దాచుకోవాలో తెలియక ఖర్చు చేసే వాళ్ళు.

సుభద్రమ్మ బోళామనిషి. పిసరంత అమాయకమో లేక అజ్ఞానమో వుంది. ఎందుకంటే ఒకవైపు మొగుడు తెచ్చే సంపాదనలో చీరలు, నగలు కొంటూ ఇంటిని ఖరీదైన వస్తువులతో నింపుకుంటూ అలాబయటికివచ్చి వీలున్నప్పుడు తనమొగుడు ప్రత్తు. లంచల్ని అంటే ఆమడ దూరంలో వుంటారు అని చాటుతుంటారు. కొంతడబ్బు కొట్టుకుంటాడు. కాని ... సుభద్రమ్మ లంచంకాదు పై సంపాదన తీసుకోవటంలో గొప్ప వుందని. ఆ తీసుకోవటంలో తన మొగుడికున్న నేర్పు, ధైర్యం మరొకరికి వుండదని చాటుతుంది

సాదాచీరలుకట్టే తనతోటి ఆఫీసరు భార్యను చూసి "ఏంటండీ! మీ ఆయన ఒట్టి పిరికివాడిలా వున్నారే!" అంటూ తన మొగుడికున్న ధైర్యానికి మురుసుకుంటూ క్రొత్తగా కొన్న రవ్వలదుద్దులు చూపిస్తుంది.

సుభద్రమ్మకు మరో సుగుణం వుంది. తను తినగా మిగిలింది పనివాళ్ళకి పెడుతుంది. మొగుడు పనివాళ్ళమీద కోపం చేసుకున్నా

జయశ్రీ సంక్రాంతి

# మాయింటి మహాలక్ష్మి

- చిట్టారెడ్డి సూర్యకుమారి

"ఏమిట్రా అబ్బీ! నీపని సరిగా చేసుకోకూడదూ." అంటూ వందో రెండువందలో వుంచి చెర్లిన్‌పాంటు కుట్టించుకోమంటుంది. నడుమువరకు తలవంచి దండాలుపెట్టిపోతుంటే ముఖంఅంతా విప్పారించి విశాలంగా నవ్వుతూ 'మంచిది' అంటుంది.

సుభద్రమ్మ మొగుడికి ప్రమోషన్ వచ్చింది. ఆ ఇంట్లో జరిగిన ప్రమోషన్ పండుగను చూసి పెళ్ళి జరుగుతుందా అని భ్రమపడ్డారు.

రావలసిన ప్రమోషన్ తెచ్చుకోటానికి పై వాళ్ళ చేతులుకాదు, కాళ్ళు పట్టుకున్నాడు మొగుడు అని సుభద్రమ్మకు తెలియదు. తెలిసినదల్లా వెయ్యిరోజులు హైదరాబాదు ద్వారకలో వుండి డబ్బు నీళ్ళలా ఖర్చుచేసి ఆ ప్రమోషన్ కొనుక్కున్నాడని మాత్రం తెలుసు.

సుభద్రమ్మ (మొగుడు)కి ప్రమోషన్‌తో జిల్లాకి బదిలీ అయింది. ఆ జిల్లా కొత్త, ఆ మనుష్యులు కొత్త సుభద్రమ్మకి. పనివాళ్ళు చాకలివాళ్ళు, పాలవాళ్ళతో నానా ఇబ్బందిగా వుంది. అటెండర్లు చుట్టంచూపుకి వచ్చినట్లు వచ్చి పోతున్నారు. లంచాలుతిని బాగా బలిశారు. ఒక్కొక్కరికి బొజ్జలు ముందుకు పొడుచుకు వచ్చాయి! అవి జిట్టుకుంది పూడ్చుకుంటున్నా. పప్పు రుబ్బుకుంటున్నా అయ్యో! అమ్మగారు 'అంటూ' చేతిలోపని అందుకోవటం లేదు అయ్యగార్కి ప్రమోషన్ అమ్మగార్కి డీ ప్రమోషన్‌లా వుంది. మంచిపిల్లను చూసి పనికి పెట్టుకోవాలనుకుంది.

"మూడుపూటల తిండి, బట్టలు పెట్టి, యాభై యో అరవయ్యో" ఇవ్వమంటున్నారు. "ఇంకా నయం! పెళ్ళి చేయమన్నారు కాదు" వచ్చిన వాళ్ళని పంపేసింది.

ఓ అటెండరు దయతలచి పదేళ్ళపిల్లను కుదిర్చారు. పిల్ల బాగానే పూడ్చి అంట్లు తోముతూ చిన్నవి చిల్లరపనులు అందుకొంటుంది.

పిల్ల బాగానే పనిచేస్తుంది. పది పదిహేను పోయినా ఫర్వాలేదు. అని అనుకొంటున్న సమయంలో ఆ పిల్ల బీరువాతీసి చిల్లర డబ్బులు కొట్టేస్తుంటే స్వయాన తన కళ్ళతో చూస్తూ "దొంగముండా! ఏం పని అదీ!" అంటూ ఆశ్చర్యంగా అడిగింది. వులిక్కిపడిన ఆ పిల్ల బీరువాతలుపు మూస్తూ! తెర్చుకొనివుంటే మూస్తున్నా అంది.

"ఓసి! ఎంత ధైర్యమో!" చేతిలోవున్న పావలాకాసు లాక్కుంటూ—

"దొంగతనంచేస్తూ మూస్తున్నానంటావా" అంది.

"దేవుడోయ్! ఆ పావలాకాసు మా అమ్మ ఇచ్చింది దేవుడో అంది. పెద్దగా గొంతెత్తి ఏడుస్తూ." చేతిలో చీపురుకట్ట పడేసి ఎవరో కొట్టినట్టు పారిపోయింది.

సుభద్రమ్మ అక్కనుపడి, "ఆపిల్ల డబ్బులు తీయటం తను చూసింది అబద్ధమా!" తికమక పడింది.

దాని అమ్మో, అమ్మమ్మో పిల్ల దానిమీద దొంగతనం మోపుతావా? అని ఇంటిమీదకు వచ్చి పడతారేమో! సమయానికి ఆఫీసరుగారు, కూడ ఇంట్లోలేరు! అని భయపడింది.

సుభద్రమ్మ అలా పనివాళ్ళతో కష్టాలు పడుతున్న సమయంలో ఆఫీసరుగారి పెద్దక్కగారు ఎదిగిన కూతురితో ఓకుబోదయాన రిక్షా దిగింది

తమ ఇంటికి రిక్షాలో వచ్చే చుట్టాలు, స్నేహితులు ఎవ్వరులేరే అనుకుంటున్న సుభద్రమ్మతో నేనే సుభద్రా గుర్తుపట్టలేదా, మా రంగదేవి! కాంపుకు వెళ్ళాడా! అంటూ లోనికి వచ్చింది వితంతువు. అందరితె కాక పోయినా కూతురు చూడముచ్చటగా వుంది. "ఏం చదువుకున్నావు?" అంది. కూతురికేదో ఉద్యోగంలో వేయించటానికే వచ్చిందని అనుకుంటూ. ఉద్యోగంమాట కలలోకూడా తలంచలేము ఎంత పెద్ద ఆఫీసరైన ఏమీ చేయలేరు. ఆరుసూత్రాల పథకం ఒకటి వచ్చిందని. ఎక్కడ చదువుకున్నవారికి అక్కడే వుద్యోగం. ఎక్కడ అంటే అక్కడ ఇవ్వరు—అని తనను వెతుక్కుంటూ వచ్చిన బంధుమిత్రులకు ఆఫీసరు చెప్పుతుంటే వింది.

"ఇంటరు ఫస్టుక్లాసులో ప్యాసయింది" కూతురువైపు గర్వంగ చూసుకుంటు అంది.

చుట్టాలు వచ్చారు గొప్పవాళ్ళు కాకపోయినా రక్త సంబంధికులు అంటూ కూరగాయలు ముందేసుకుంది పెద్దశరీరంతో గబుక్కున క్రింద కూర్చోలేక కష్టపడుతుంటే అమ్మాయి శ్రీ వల్లి ముందుకు వచ్చి వంకాయలు, పచ్చిమిర్చి, వుల్లి చకచకమని తరిగి పొయ్యిదగ్గరకు పోతూ "ఏం చేద్దాం అనుకుంటున్నారు" అంది ఆ అమ్మాయి చలాకీతనానికి ముచ్చట పడింది.

పెద్దవాళ్ళు మాటల్లో వుండగానే వంకాయ కూర ముగ్గురికి సరిపడే అన్నం వార్చి గిన్నెలోకి తీసింది. సుభద్రమ్మ చేసుకోలేక వాయిదా వేసిన తన పనులన్నీ చేసి ఇంటిని అద్దంలా సర్దింది. పూర్వం పనివాళ్ళతో తను సుఖ పడింది. గుర్తుకు వచ్చింది. ఇలాంటి పిల్ల ఒక్కటి వుంటేచాలు. అని తలచింది ఆరాత్రి తమ్ముడితో అక్క మాట్లాడుతుంటే ఆ సంభాషణ విని ముక్కుమీద వ్రేలువేసుకోను మరచిపోయింది.

వాళ్ళు వచ్చింది ఉద్యోగం కోసంకాదు. డాక్టరు చదువుతున్న కొడుక్కి తన కూతురునిచ్చి చేయమంటుంది మనిషి ఆశకు అంతుండాలి. ఇదెక్కడి తద్దినం. ఆ పిల్ల! పవిత నానికి ముచ్చటపడి మంచిగా మాట్లాడింది. ఒక్కొక్కరి మనస్సులో ఎంత ఆశ వుంటుందో! అమ్మో! అమ్మో! అంటూ లోలోన గుండెలు బాదుకుంటూ తనవైపు మెతగా చూస్తున్న శ్రీవల్లి వైపు కోపంగా చూసి పడక గదిలోకి వెళ్ళిపోయింది. తలవంచుకుని శ్రీవల్లి తనలో తాను నవ్వుకుంది. అమ్మకి ఎన్నో చెప్పింది. రక్తసంబంధం చూసుకుని కాలంలో డబ్బును దోచుకుని వదులుకోరు ఆఫీసర్ తమ్ముడి గారికి తనకో అక్క వుందని ఆమెకో కూతురుందని జ్ఞాపకం కూడా వుండదు. అక్కడికి వెళ్ళి చారెడు ఇచ్చింది పెట్టి మనల తాళ పెట్టడం ఎందుకు! డాక్టరు మొగుడు కావాలన్న ఆశలేదు. నేను ఉద్యోగంచేసి బ్రతుకుతాను, నా తల్లిని సుఖపెట్టుతాను అంది.

"నా తల్లి ఇంట అడుగు పెట్టితే ఆ ఇంటి మహాలక్ష్మి వవుతావు." అని గుండెలకు

అదుముకునేది. "వాడు నా తమ్ముడు— ఆడ పిల్లగల దానిని అడగటంలో తప్పులేదు. క్రొత్తకాదు నీవు అడ్డు చెప్పకు" అంది.

రైలు ప్రయాణం చేద్దాం అన్న పుటలా బంకాద్రీ వచ్చింది. ఇంత పెద్ద ఇంట్లో చిన్న కొడుకుతో వున్న సుభద్రమ్మ పని చేసుకో లేక అవస్థ పడుతుంటే సర్వత్రాలి కలిగాయి. పెద్దమ్మాయి పెద్దబ్బాయి కాలేజీలో హాస్టల్లో వున్నారు. సెలవలకి వస్తుంటారు. తోని వారి బట్టలు. సొమ్ములు ఇంటినిండా వున్నాయని పించింది. సుభద్రమ్మతో ఆఫీసర్‌గారి భార్య అన్నదర్పం. డబ్బున్న గర్వం వున్నా తన దగ్గర వున్నవారికి అదే హోదా గర్వం చూపిస్తూ పెట్టుతుంది. సంతోషిస్తూ గొప్పను చాటుకుంటుంది. కారణమేమైతేనేమి పెట్టే బుద్ధి వుందని గ్రహించింది. పాసిపోయేదాకా వుంచుకుని దిబ్బలో వేసేవారికన్నా నయమే కదా!

అక్కగార్కి ఆఫీసరుగారు మొఖమాట మేమీ లేకుండా చెప్పేశారు. "అబ్బాయి డాక్టరు కోర్సు చదువు తున్నాడు. కట్నం లక్షకి తక్కువరాదు. అబ్బాయి ఇష్టాలేవిటో ఇంటిదాని ఆశలేంటో? నా ఒక్కడితో జరిగే పనికాదు. అవునని చెప్పలేను ఆశలుపెట్టుకో వద్దు. దాని చదువుకో, పెళ్ళికో సహాయం చేయమంటావా చేస్తాము. అని చెప్పాడు.

అక్కగారు ఆశ్చర్యపోలేదు. చిన్నబుచ్చు కోలేదు. నిష్ఠూరాడలేదు. "ఇంకా కట్నం అంటున్నావేంటి? ప్రధాన మంత్రిగారు ఇరవై సూత్రాల పథకంలో వరకట్నం నిషేధిం చారు కదా! ఇక్కడ చూసిన ప్రచారాలు, ప్రక టనలు చివరకు కవితలు బుర్రకథలు కూడ చెప్పారు మా ఊర్లో!" సింపాదిగా అంది ఆఫీ సరుగారు గతుక్కుమన్నారు నిద్రవస్తున్నట్లు ఆవలించి సంభాషణకు పులుస్టాపు పెట్టేశారు.

మరునాడు ప్రయాణమవుతున్న అక్కగార్ని మాటవరసకయినా 'వుండు' మని అనలేదు. తల్లితో ప్రయాణమవుతున్న శ్రీవల్లితో "నీ వెక్కడికే! మీ అక్కయ్య పని చేసుకోలేక అవస్థపడుతుంటేను అక్కడి నీవు వెలగబెట్టే రాచకార్యాలు ఏముంటేను నీవు వుండు వద్దాం అనుకున్నరోజు మీ మామయ్య బండి ఎక్కి స్తాడు. ఏమంటావ్ రంగా!" అంది

భార్యవైపు చూస్తూ "ఆ! ఆ... అలాగే అన్నాడు.

శ్రీవల్లి వుంటే తనకొచ్చే నష్టమేమీకన పడలేదు. సుభద్రమ్మకి డాక్టరు కొడుకు ఎండాకాలంలో- వచ్చినా ఈ పిల్లవాడి కం టికి ఆనుతుందా! డాక్టరమ్మాయినే చేసుకుం టాడు— ఒక్కతే పని చేసుకో లేకుంది. (కారులో) వచ్చిపోయే బంధువులకు, మిత్రు లకు అన్నీ అమర్చలేదు. శ్రీవల్లిని వుండి పొమ్మని అంది. సుభద్రమ్మ.

గవర్నమెంటు ఉద్యోగంచేస్తూ గవర్నర్ దరాలో కాలక్షేపంచేస్తూ పై సంపాదన తీసు కోవడం జన్మహక్కు అనుకుంటూ గొప్పగా జీవించే గొప్పోళ్ళ జీవితాలు చూద్దాం అన్న కుతూహలంతో వుండటానికి శేలిగ్గా వప్పు కుంది శ్రీ వల్లి.

ఆఫీసరుగారు పై ఉద్యోగంలోని అదు పానాలు తెలుసుకొని ఒడుపుగా తన రాబడి రాబట్టుకొవ సాగారు. క్యాంపుకు వెళ్ళి వచ్చి నోట్ల కట్టలు భార్యకు ఇస్తుండేవాడు. చాక లికి బట్టలు వేస్తుంటే జేబులో మాసిన రుమా ళ్ళకు బదులుగా నలిగిన రూపాయలుంటే సరి చేసి ఆ తయ్యకు ఇచ్చేది. ఆఫీసర్ మామయ్య చాలా దొరికినట్టు డబ్బు తెస్తుంటే ఆశ్చర్యం అసహ్యంతోపాటు భయం వేసేది. ఇలా ఆఫీ సర్లు విచ్చల విడిగా పైలా పచ్చీసుగా వుంటే ఎవ్వరు ఏమి చేయలేరు చూస్తూ పూరుకుం టారేం! అని తలంచేది

ప్రజల్లో ఆందోళన బయలుదేరింది. అరా చకం, అల్లకల్లోలాలు జరగకముందే సర యిన సమయంలో ప్రధానమంత్రి ఇరవై సూత్రాల పథకం ప్రకటిస్తూ ఎమర్జన్సీ జరుప మంది. ఎమర్జన్సి వూపు అందుకొంది.

హైదరాబాదునుంచి వచ్చినవాళ్లు నిద్రపో తున్న డి. ఎస్. పి.నిలేపి రాత్రికి రాత్రి రావ లసినదంతా ఇచ్చి ఉద్యోగంలో నుంచి తీసేసి నట్లు ఆర్డర్లు చేతిలో వుంచారు. కళావిహీన మైన ఆ ఇంటిని చూడటానికి భయపడింది సుభద్రమ్మ.

ఫారెస్టురేంజర్‌గావున్న తన అన్నను కం పల్సరి రిటైర్ చేశారన్నవార్త అందింది. అయ్యో! అన్నయ్య. నీ పిల్లలకు ఇంకా పెళ్ళిళ్ళు చేయలేదే అని ఏడ్చింది. ఒక బి. ఎ. యస్. ఆఫీసర్‌కి అరెస్టు వారెంటు వచ్చే లావుందన్న వార్త గుప్పుమంది. చిన్నా. పెద్దా తేడాలేదు. అవినీతిని పుచ్చువిత్తనాల్లా ఏరి పారేస్తున్నారు. సుభద్రమ్మ మొగుడు భయ పడ్డాడు ఎమర్జన్సీ ఉడుకు తగ్గేనరకూ చెయ్యి ముడుచుకుంటే మంచిదని తలచాడు.

ఎందుకయినా ముందు జాగ్రత్త పడటం

CRANE
OFFICIAL QUALITY
క్రేన్

రుచికీ—శుచికి పేరెన్నిక గన్నది ! వాడదగినది !
ట్రేడ్ మార్కు రిజిష్టర్డ్ నెం. 242092
కొన్ని సంవత్సరాలనుండి తమ
ఆదరాభిమానాలను చూరగొన్న
క్రేన్ బెటల్ నట్‌పౌడర్ వర్క్సు
ప్రొ॥ గ్రంధి సుబ్బారావు
రామనామక్షేత్రం స్ట్రీట్, శివ లైను
గుంటూరు - 4

క్రేన్ వక్క పొడి
Phone : 21695

మంచిదనీ ఇంట్లోవున్న బంగారపు నవర్సులు అక్కడక్కడ దాచివుంచిన డబ్బుతీసి ఒక్కచోట భద్రం చేయి. ఇంట్లోంచి దాటించేయాలని చెప్పారు. అర్జెంటుగా ఆఫీసుకుపోతూ క్రింది ఉద్యోగస్తుల్లోవున్న అవినీతిని ఏరిపారేయటానికి ఆ రోజు కొన్నరెమ్మ పెట్టుకున్నారు. న్యాయంగ వుచ్చులి, సచ్చులి ఏరితే డిపార్టుమెంటుల్లో ఒక్కడూ మిగిలేలాలేడు. ఒక తీగ లాగితే డొంకంతా కదలి వచ్చేలా ఉంది ఆ డిపార్టుమెంటు.

ఆ రోజు శుక్రవారంసుభద్రమ్మ ఇల్లంతా కడిగించి ముగ్గులెట్టించింది. డబ్బు, బంగారం పెంచులో నింపి దొంగ అరలున్న మంచపుకోడులో దాచటం శ్రీవల్లి చూసింది. శ్రీవల్లిని బయటికి పంపాలని అగరొత్తులు తెమ్మంది. శ్రీవల్లి రోడ్డుప్రక్కన వున్న అంగడికి వెళ్ళింది. ఆ ప్రక్కనే రిక్షావాళ్ళు బాడుగ తీర్చి రిక్షాలోనే కూర్చున్నారు. అందులో ఇద్దరు బనియను లుంగీలతో వున్నారు. వారి శరీరాలు ఆరోగ్యంగా శుభ్రంగా వున్నాయి. మరో అతడు బీడీ త్రాగుతూ సుభద్రమ్మ ఇంటి ముందు అటు ఇటు తిరిగివచ్చి టీ అంగడి బెంచీమీద కూర్చున్నాడు. ఆ రిక్షావాళ్ళు బాడుగకోసం తాపత్రయం లేదు పాటుపడి ముందుకు పోటల్లేదు. నింపాదిగా కూర్చున్నారు. శ్రీవల్లి నిశిత దృష్టి వారిని పరీక్షించింది. ఆలోచిస్తూపోతూ దుకాణంమీదుగా వారిని చూసింది. తననే చూస్తున్నారనిపించి వేరుగ ఇంటికి వెళ్ళలేదు. ప్రక్కింటికివెళ్ళివెనుక వాకిలినుంచి ఇంట్లోకి వెళ్ళింది. ఆ రోజంతా మేడమీదగది కిటికీ చాటున వారిని గమనిస్తూవేవుంది. ఈ యింటిమీద నిఘావేసినట్లు ఆ ముగ్గురు వంతులవారిగా కావలా కాస్తున్నారనిపించింది.

యథాలాపంగా ఆఫీసరుగారింటికి వచ్చే వాళ్ళు వస్తూపోతూనే వున్నారు.

సాయంత్రం ఐదుగంటల ప్రాంతంలో జీపు వచ్చి టీ అంగడిముందు ఆగింది. ఆ రిక్షావాళ్ళుజీపులో వున్నవారితో ఏదోమాట్లాడుతున్నారు. శ్రీవల్లి గబగబ క్రిందికి వచ్చింది.

ఎందుకైనా మంచిది సుభద్రమ్మను హెచ్చరిద్దాం అనుకొంది. జీపు వచ్చి ఇంటిముందు ఆగింది. వచ్చిన ఆ పెద్ద మనుష్యులతో పరామర్శించటానికి సుభద్రమ్మని శ్రీవల్లి పిలుస్తున్నా వినిపించుకోకుండా వరండాలోకి వెళ్ళింది. వచ్చింది ఎ. సి. బి. ఆఫీసర్లు. తమని తెలియపరచుకొని ఇంట్లోమంచిఎవర్నీ బయటికి పోరాదని. బయటి వాళ్ళెవ్వరు లోనికి రాకూడదని చెప్పారు.

సుభద్రమ్మ కుర్చీలో కుప్పలా కూలిపోయింది. అంతా ముగిసిపోయింది. ఇంకేమి మిగలలేదు. ఇంట్లో మంచపుకోడుల్లో దాచిన డబ్బు, లెక్కచెప్పుకోలేని బంగారం తనను కాల్చివేస్తున్నట్లు బాధపడింది. ఇక తను ఆఫీసరు భార్యకాదు. ఇల్లు, కారు వుండవు. ఆస్తినంతా స్వాధీనం చేసుకుంటారు. తమ కన్న బిడ్డలు రోడ్డున పడతారు. అంతకంటే కష్టమైంది అవమానం. బ్రతికినంతకాలం తల వంచుకునే బ్రతకాలి. ఇవన్నీ ముందే తలంచి వుంటే పైడబ్బు, లంచం ముట్టుకోకుండా ఏ మచ్చా లేకుండా నిర్మలంగా హాయిగా బ్రతికేవాళ్ళం. ఆ హాయిలో ఈ సుఖం ఏపాటిది? భగవంతుడా! మా తప్పుల్ని మన్నించు. ఇక లంచంమాట ఎత్తము. మమ్మల్ని కనికరించి గట్టెక్కించవయ్యా! అని వేడుతుంది. అంతలో ఆఫీసరు సుభద్రమ్మ మొగుడు చెమటలు గ్రక్కుతూ అంత పెద్దమనిషి నిలువెల్లా వణికిపోతూ వచ్చాడు. అప్పటికే ఇంటిని స్వాధీనపరచుకొని ప్రతి అంగుళం గాలిస్తున్నారు. లేడీ ఎస్. ఐ. వచ్చి సుభద్రమ్మను చీర విప్పమంది. ఆ శరీరంలో ఎక్కడ ఏమి దాచిందోనని. సుభద్రమ్మ సిగ్గుతో చచ్చిపోయింది. ఆ నిముషంలో డబ్బంటే ఆశ, మనిషిలోని గర్వం చచ్చిపోయాయి. ఆ రాత్రి అంతా ఆ ఇంటిని తూర్పారా పట్టారు. ఇల్లంతా పాడుపడిన లంకలా వుంది. ఆ వచ్చిన వాళ్ళకి దాచుకున్న దొంగడబ్బు బంగారం చిక్కలేదు. శ్రీవల్లి మాయమైనట్లు అదృశ్యమైంది. ఈ హడావుడిలో ఇంట్లో శ్రీవల్లి వుంది లేంది గమనించలేదు. సుభద్రమ్మ, భర్తవైపు చూసింది. శ్రీవల్లిమాట వుచ్చరించవద్దన్నట్లుగా తలూపుతూ హెచ్చరించాడు.

దొరుకుతుందనుకున్న బంగారం డబ్బు లేకపోవటం చూసి ఆఫీసర్లు నిరుత్సాహపడి, తప్పించుకుపోయావు అన్నట్లుగాచూస్తూ "సారి మీకు కష్టం కలిగించాం. మాకు వచ్చిన రిపోర్టునుబట్టి మాడ్యూటి మేము చేశాము" అని ఆఫీసరుతో చెప్పి సెలవు తీసుకున్నారు.

జీపులో వచ్చింది ఎవరైంది తెలుసుకున్న క్షణంలో శ్రీవల్లి మరో నిముషం ఆలస్యం చేయకుండ మంచంలో దాచిన బంగారం, డబ్బుతీసి పైటక్రింద దాచి దొడ్డివాకిలినుంచి ప్రక్కింటి సందులోకివచ్చి వెనక్కిచూసింది. రిక్షావాలాల్లావున్న సి. ఐ. డి. ఆఫీసర్లు రిక్షాల్లో సుభద్రమ్మ ఇంటివెనుక చెట్టుక్రింద చేరుతుంటే మరో నిముషం ఆలస్యం చేసివుంటే



# ఉదత్తాశక్తి

★ శార్వరి ★

మా బాస్ నవ్వుతుండగా చూచిన వాళ్ళకు వెయ్యినూట పదహార్లు బహుమానం యిస్తానని నేనుఆఫీసులో చేరిన ఏడాదిలో డిక్లేర్ చేశాను. నేను చేరి యిప్పటికి అయిదేళ్ళయింది. ఎవరూ దాన్ని గెలుచుకోకపోగా, దాన్నొక పెద్ద జోక్‌గా ప్రచారం చేశారు. "మా ఆఫీసులో దాదాపు నూరువరకు గుమాస్తాలున్నారు- ఆడ, మగ కలిపి. చిల్లర దేవుళ్ళున్నారు- అల్లరివాళ్ళున్నారు, సోమరులూ వున్నారు కొందరు ఎలా సంపాదించారో వాళ్ళకే తెలియదుగానీ మా బాస్‌దగ్గర బోలెడు ప్రాపకం సంపాదించారు బాస్‌ను బుట్టలోవేసుకుని ప్రాపకాన్ని కాష్ చేసుకుని, మేడలుకట్టారు. బ్యాంక్ నిల్వలు పెంచారు. అలాంటివాళ్ళు అన్ని ఆఫీసుల్లోనూవుంటారనీ, వాళ్ళనే కాకారాయుళ్ళని అంటారని తర్వాత తెలిసిఆశ్చర్య పడిపోయాను.

మా ఫ్యాక్టరీ వర్కర్లుమాత్రం మహా మంచివాళ్ళు గొర్రెలాంటి తెలివైన సాధుజంతువులు. వారిజీతాలు పెరక్కపోయినా, బెంగపడరు. కంపెనీకి లాభాలులేవు, బోనసులు ఇవ్వలేము అన్నా నోరుమెదపరు. ఇంక్రిమెంట్లు ఇవ్వకపోయినా కిమ్మనరు.



'రంభ—ఊర్వశి— మేనక' లో నరసింహారాజు, జయమాలిని

మరీ స్తోత్రాలు స్తోత్రాల్లా ప్రవర్తిస్తారు. వారి మంచితనాన్ని బ్లాక్‌మనీగా మార్చుకోవడం అధికారులకు ఉగ్గుపాలతో నేర్పిన విద్య.

మా బాస్‌ను కాకాపట్టి, అంటకాగి తిరిగేవాళ్ళను కదిపాను. బాస్‌ఎన్నడైనా నవ్వగా చూచారాఅని, వాళ్ళు విక్కమొహంవేశారు. అసలు ఆయనగారు మా పాలిటి యముడు అందరూ యముడుగారనేముద్దుగా పిలుస్తారు. ఆయనగారు పెళ్లాంతోనైనా నవ్వుతూ మాట్లాడతాడా అని అనుమానం వచ్చింది. ఆవిడగారు ఇతగాడితో ఇంతకాలం కాపురం చేసిందంటే 'మహాపతివ్రత' అయివుండాలి. ఆయనగారింట్లో పనివాళ్ళను డ్రైవర్లను కాస్త మచ్చిక చేసుకునిఆయన నవ్వుపై సి.ఐ.డి. పనికి నియమించాం. ఏడాది గడచినా అలాంటిశుభవార్త మా కందించలేకపోయారు. దాంతో ఏకగ్రీవంగా తీర్మానించుకున్నాం ఈయనగారిమొహం ఎప్పుడూ పేలాలువేయించే పెనంలాగా పెళపెళలాడుతుందనీ అది ఈ జన్మలో మారదని".

ఆయనగారి ముఖారవిందం దర్శించడం నాకు తప్పనిసరి. స్టెనోగాచేరి, పి. ఎ. స్థాయికి ఎదిగిపోయాను నేను. రెండువేలు అప్పుకావాలని పెట్టుకున్న దరఖాస్తుపై ఆయన 'నో' అని రాసేశాడు. నాకువళ్ళుమండింది. నమిలిమింగేద్దామన్నంత కోపంవచ్చింది. ఆడమైన వాళ్ళకూఅప్పులు, శాంక్షన్ చేస్తాడు. నేను ఏదిఅడిగినా 'నో' అంటాడు. ఆ రోజున అడిగేద్దామనీ, కాదంటే కడిగేద్దామని అయనగారి గదిలోకి వెళ్ళాను.

"ఏం గోపాల్ ఇలావచ్చావు" అన్నాడు మొహం సహజంగానే పెటపెటలాడుతోంది.

"అదేసార్. నా లోన్ విషయం తమకు మనవిచేద్దామని" వినయంగానే అన్నాను. ఆయన భగ్గుమని లేచాడు.

"అప్పు. అప్పు. అప్పు. ప్రతివాడికీ తెల్లవారి లేచింది మొదలు అప్పు కావాలి. ఎక్కణ్ణించివస్తాయి. దేశం చూడుఎంతగడ్డు స్థితిలోవుందో. పొదుపు చెయ్యాలయ్యా! పొదుపు అఫీసుపరిస్థితి జీతాలు ఇవ్వడానికే కష్టంగా వుంది, నీకు తెలుసుగా వాలుగేళ్ళుగా బోనసులు కూడా ఇవ్వలేకపోతున్నాం".

"తెలుసు ఎందుకు తెలియదూ, యూనియన్ లీడర్లను లంచంతో నోళ్లు కట్టి

---

ఆ ఇంటినుంచి తప్పుకోటానికి వీలుండేది కాదు అని గ్రహించి నిట్టూర్చింది శ్రీవల్లి

శ్రీవల్లి అలా డబ్బుతో వచ్చేస్తూ దొంగకి తోడ్పడ్డానా — అని ప్రశ్నించుకుంటె, తన బంధువులు అవమానపాలు కావటం ఇష్టం లేక ఇలా పాపంలో భాగం పంచుకున్నాను. అని జవాబు చెప్పుకుంది. అందరి పాపాలు భరించగలవాడు దేవుడు ఒక్కడే; ఈ సొమ్ము ఆయనకే చెందుతుందని తిరుమల దారి పట్టింది శ్రీవల్లి;

మరో నెలరోజుల తర్వాత, సుభద్రమ్మ అఫీసరు మొగుడితో వచ్చి "శ్రీవల్లిని నా యింటికోడలుగా చేసుకుంటాము...మా పరువు ప్రతిష్టలు కాపాడిన మా ఇంటి మహాలక్ష్మిని అంటూ శ్రీవల్లిని అక్కున చేర్చుకుంది.